క్లుప్తంగా

నవోదయ పాఠశాలకు ఎంపిక



తన్వి తన్మయ

ఎల్లారెడ్డిరూరల్: మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ఎంఈవో వెంకటేశం తెలిపారు. ఎల్లారెడ్డికి చెందిన తన్వి, అన్నాసాగర్‌కు చెందిన తన్మయ ఎంపికయ్యారు.

సమావేశానికి డుమ్మా.. మండిపడ్డ ఎంపీడీవో



పెద్దకొడప్‌గల్: మండల సర్వసభ్య సమావేశానికి విద్యుత్, విద్య, వైద్య, ఆర్టీసీ, అటవీశాఖ, అంగన్‌వాడీ, రెవెన్యూ అధికారులు డుమ్మా కొట్టడంతో ఎంపీడీవో రాణి మండిపడ్డారు. ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో సమస్యలపై సాదాసీదాగా చర్చించి ముగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోధనం లక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి, ఎంపీవో సూర్యకాంత్, మిషన్ భగీరథ డీఈ కౌశిక్, ఏవో నదీయ్, పశువైద్యాధికారి పండరి నాథ్ పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూళ్లను నియంత్రించాలి



కామారెడ్డి టౌన్: ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల వసూలు చేయకుండా నిరోధించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం డీఈవో ఎస్.రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం, జిల్లా కన్వీనర్ శివప్రసాద్, నాయకులు బస్వంత్, రుత్విక్, సంపత్, రాజు, నిరంజన్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఉద్యోగుల రక్తదానం



కామారెడ్డి అర్బన్: ఎస్‌బీఐ కామారెడ్డి రీజినల్ కార్యాలయ సిబ్బంది గురువారం రక్తదానం చేశారు. కామ్రేడ్ తారక్‌నాథ్ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రక్తదానం చేసిన అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసినట్లు రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ యూనియన్ నాయకులు రాజేశ్వర్ కుండె, భాస్కర్, సిబ్బంది నరేందర్, విష్ణువర్ధన్‌గౌడ్, రాంప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల నిర్వీర్యం



కామారెడ్డి టౌన్: ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తోందని ఏబీవీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కమల్ సురేష్ అన్నారు. దగాపడ్డ తెలంగాణ మార్పుకోసం మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా గురువారం క్లాస్ టు క్లాస్ క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, చరణ్, రోహిత్, ఖలీల్, రాము, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

వీక్లీ మార్కెట్‌లో హెచ్ఐవీ పరీక్షలు



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్ బహిరంగంగా హెచ్ఐవి పరీక్షలు చేస్తున్నారు. గురువారం ఓ దుకాణం ముందు మెట్లపై సిబ్బంది కూర్చొని ప్రజలకు బలవంతంగా హెచ్ఐవీ పరీక్షలు చేశారు. బ్లడ్ గ్రూప్ చెక్ చేస్తామని అబద్ధాలు చెప్పి రక్తాన్ని సేకరించి అక్కడే కిట్‌ను బహిరంగ ప్రదేశాల్లో ఉంచి హెచ్ఐవి పరీక్షలు చేశారు. 40 మందికి రక్త పరీక్షలు చేయగా ఒకరికి హెచ్ఐవీ ఉందని ప్రాథమికంగా నిర్ధారించారు.

అడ్మిషన్లు ఫుల్

- జిల్లాలో 19 కేజీబీవీ పాఠశాలలు
- రాజంపేట, బీబీపేటలో మాత్రమే ఇంగ్లిష్ మీడియం
- ఇంగ్లిష్ మీడియంలో చేర్పించేందుకు తల్లిదండ్రుల ఉత్సాహం
- సీటు దొరక్క నిరాశతో వెనుదిరుగుతున్న వైనం



రాజంపేట కేజీబీవీ పాఠశాల

రాజంపేట: గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లాలో 19 కేజీబీవీలు ఉండగా వీటిలో రాజంపేట, బీబీపేటలో మాత్రమే ఇంగ్లిష్ మీడియం ఉంది. దీంతో ఈ రెండింటిలో సీట్ల కోసం డిమాండ్ ఎక్కువగా ఉంది. రెండు నెలల నుంచి తమ పిల్లలను కేజీబీవీ పాఠశాలలో చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులు పాఠశాలల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట, బీబీపేట కస్తూర్బా పాఠశాలలో ఇప్పటికే అడ్మిషన్ లు పూర్తయ్యాయి. రాజంపేటలో ఆరు నుంచి పదో తరగతి వరకు 200 మందికి అడ్మిషన్లకు అనుమతి ఉండగా ఇప్పటికే 300 మందికి పైగా చేరారు. రోజూ పదుల సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్ కోసం వచ్చి సీటు దొరక్క వెనుదిరుగుతున్నారు. మరిన్ని సీట్లు పెంచాలని పలువురు కోరుతున్నారు.

సీటు ఇవ్వాలి



నా కుమార్తె దీపికను ఆరవ తరగతిలో అడ్మిషన్ కోసం వచ్చా. ఇక్కడకు వచ్చిన తర్వాత అడ్మిషన్లు పూర్తయ్యాయని చెబుతున్నారు. అదనపు సీట్లు కేటాయించి అడ్మిషన్ ఇవ్వాలి.

–యాదగౌడ్, కొండాపూర్

డిమాండ్ ఎక్కువగా ఉంది



ఈ ఏడాది డిమాండ్ ఎక్కువగా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు వంద సీట్లు అదనంగా పెంచాం. సమస్యను విద్యార్థుల తల్లిదండ్రుల అర్థం చేసుకోవాలి.

–శ్రీవాణి, స్పెషల్ ఆఫీసర్

పేదలు ఉన్నత చదువులకు దూరం



మాట్లాడుతున్న తాటికొండ రవి, తదితరులు

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి

కామారెడ్డి టౌన్: ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయకపోవడంతో పేదలు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, రాజకీయ నేతల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అప్పుడే ప్రజలకు ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెరుగుతుందన్నారు. వచ్చే నెల 2, 3 తేదీల్లో కామారెడ్డి లో నిర్వహించనున్న రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, జిల్లా ఉపాధ్యక్షుడు అల్తాఫ్, నాయకులు మణికంఠ, సాయి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

బిచ్కుంద: నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువులు, విత్తన షాపుల యజమానులను ఏవో పోచయ్య హెచ్చరించారు. గురువారం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసినవెంటనే ఒరిజినల్ బిల్లులు ఇవ్వాలని సూచించారు.



మాట్లాడుతున్న ఏవో పోచయ్య

అమరవీరులకు ఘన నివాళి



నాగిరెడ్డిపేట ఎంపీడీవో కార్యాలయంలో శ్రీకాంతాచారికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరుల చిత్రపటాలకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి, వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియా, కమీషనర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి ఎంపీడీవో కార్యాలయంలో..



ఎల్లారెడ్డి ఎంపీడీవో ఆఫీసులో..



సదాశివనగర్‌లో..



పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో..



పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌లో..



నిజాంసాగర్‌లో పంచాయతీ సిబ్బంది..



రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో..



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో..



భిక్కనూరు తెయూ సౌత్ క్యాంపస్‌లో..



దోమకొండలో..



కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో..



బీర్కూర్‌లో..



బాన్సువాడలో..

సంక్షిప్తం

కానిస్టేబుల్ అంత్యక్రియలు పూర్తి



మద్నూర్: మండల కేంద్రానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ బీర్కూర్ స్టేషన్‌లో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం నిర్వహించిన అంత్యక్రియల్లో బాన్సువాడ డీఎస్పీ జగన్నాథరెడ్డి, బిచ్కుంద సీఐ కృష్ణ, మద్నూర్ ఎస్సై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పోరాటంతోనే సమస్యలకు పరిష్కారం

భిక్కనూరు: పోరాటలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయు జిల్లా నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. జంగంపల్లిలో నిర్వహించిన భూసాధన సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల కిందట ఇళ్ల పట్టాలు ఇచ్చినా ఇండ్లు మంజూరు చేయకపోవడం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, నాయకులు అర్జున్, ప్రవీన్, నరసయ్య, పేరం నర్సవ్వ, బాలమణి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్‌లోని లక్ష్మీవేంకటేశ్వరాలయ అభివృద్ధికి పైడి నరేందర్‌రెడ్డి రూ.10,116 విరాళంగా అందజేశారు.

దైవభక్తి పెంపొందించుకోవాలి



నిజాంసాగర్: యువత దైవభక్తి పెంపొందించుకోవాలని జుక్కల్ పీఠాధిపతి గోపాల్ మహరాజ్ అన్నారు. గురువారం హసన్‌పల్లి రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉత్సవాల పేరిట ప్రజాధనం వృథా



బాన్సువాడలో ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాల్‌రాజు, ప్రోగ్రాం ఇన్‌చార్జి చంద్రశేఖర్ గౌడ్



ఎల్లారెడ్డిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తదితరులు



ఎల్లారెడ్డిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్, నాయకులు

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వం ప్రచారం నిర్వహిస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి అనంతరం సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. –సాక్షి, నెట్‌వర్క్



రామారెడ్డిలో..



మాచారెడ్డిలో.. దోమకొండలో..



భిక్కనూరులో..



పెద్దకొడప్‌గల్‌లో..

బ్యాంకుల్లో కరెన్సీ కష్టాలు



నిజాంసాగర్: బ్యాంకుల్లో కరెన్సీ కష్టాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను రైతు ఖాతాల్లో జమ చేశారు. వానాకాలం పంటల సాగు కోసం డబ్బు డ్రా చేసేందుకు గురువారం మహమ్మద్‌నగర్ యూనియన్ బ్యాంకుకు రైతులు వెళ్లగా అవసరమైన మేరకు డబ్బు అందుబాటులో లేకపోవడంతో గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.

పనులు వేగవంతం



నిజాంసాగర్: సింగితం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోజనశాల నిర్మాణ పనులు వేగవంతం చేశారు. మన ఊరు మనబడి కింద ఉన్నత పాఠశాలకు రూ. 25 లక్షలు మంజూరు అయ్యాయి.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



కామారెడ్డిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



తాడ్వాయి మండలం కన్‌కల్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్రంలో బీజేపీకి అధికారం ఇస్తే ఎంతో అభివృద్ధి చేస్తామని ఆ పార్టీ నాయకులు గురువారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కామారెడ్డిలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు విపుల్‌జైన్, ఎల్లారెడ్డి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రావు, బాపురెడ్డి, లింగంపేటలో నియోజకవర్గం ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు బొల్లారం సాయన్న, మద్నూర్ మండల అధ్యక్షుడు హన్మండ్లు, బాన్సువాడలో అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్, బీర్కూర్‌లో మండల అధ్యక్షుడు సాయికిరణ్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు.



మద్నూర్‌లో.. బాన్సువాడలో..

చెట్లకు నిప్పు..



లక్ష్మాపూర్‌లో మర్రి చెట్టుకు నిప్పు పెట్టడంతో పడి పోయిన దృశ్యం

ఎల్లారెడ్డిరూరల్: గుర్తు తెలియని వ్యక్తులు చెట్లకు నిప్పు పెడుతుండటంతో ఎన్నో ఏళ్ల నాటి మహా వృక్షాలు నేల కొరుగుతున్నాయి. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ శివారు ప్రధాన రహదారి పక్కన ఉన్న పెద్ద పెద్ద మర్రి వృక్షాలు కాలిపోతున్నా నిప్పును ఆర్పే ప్రయత్నం ఎవరూ చేయడం లేదు. కొందరు ఇటుక బట్టీల నిర్వాహకులే ఇలా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్లకు నిప్పులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్‌బీ డీఈ నారాయణ పేర్కొన్నారు.